తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం
21 డిసెంబర్ 2025

పేజీలు : 8

Follow :

# సురక్షిత డ్రైవింగ్‌తో రహదారి ప్రమాదాల నివారణ

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**పెద్దపల్లి,డిసెంబర్ 19 (జనంసాక్షి) :** సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని, దీనిపై రోడ్డు భద్రత మాసోత్సవాలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ డీజే మహేష్ భగవత్ లతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల 2026 నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి మాసోత్సవాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని మంత్రి వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాల పై అవగాహన కల్పించాలని తెలిపారు.రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, జిల్లాలో రోడ్లపై తరచు మిగతా 8లో



## ముత్తారం ఎంపిడిఓ జి.లలిత సస్పెన్షన్

**కమాన్ పూర్ ఎంపీడీవో గా పని చేస్తున్న సమయంలో అవకతవకలు ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి, మంథని (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ఎం.తిరుపతి అవినీతి కారణంగా సర్వీస్ నుంచి తొలగించడం జరిగింది. ఎం తిరుపతి విచారణ సమయంలో మిగతా8లో



## గణిత ప్రతిభా పరీక్ష పోటీలలో విజేతలు

**సైదాపూర్ డిసెంబర్ 20 (జనంసాక్షి)** తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం (టీయంఎఫ్)కరీంనగర్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి గాను సైదాపూర్ మండల స్థాయిలో గణిత ప్రతిభా పరీక్ష పోటీలు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా వీరిలోనుండి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ప్రథమ స్థానంలో మహ్మద్ సాదియా(జడ్పీహెచ్ఎస్ ఎక్లాస్పూర్) ద్వితీయ స్థానం మిగతా 7లో



## గూడూరు గ్రామ నూతన సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన కేటీఆర్

**ముస్తాబాద్ డిసెంబర్ 20 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చీటీ సునీత వెంకటనర్సింగ రావు, ఉప సర్పంచ్ తాటాకర్ల ప్రభాకర్ , వార్డు సభ్యులు వంగూరి లావణ్య కిషన్, ఏదునూరు శ్రీలత శ్రీనివాస్, పొందుర్తి స్వాతి కళ్యాణ్, వంగూరి దిలీప్ తదితరులను లను సిరిసిల్లలోని తెలంగాణ భవన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నూతన పాలకవర్గాన్ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

- పెద్దపల్లి పట్టణం లోని జెండా రోడ్డు వద్ద మహేష్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :** యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సుల భతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మిగతా10లో

## హుజూరాబాద్ గడ్డ రుణం తీర్చుకుంటా

- అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా
- హుజూరాబాద్ పర్యటనలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హుజూరాబాద్, డిసెంబర్ 20 (జనంసాక్షి):** రాజకీయంగా తనకు భవిష్యత్తును ఇచ్చిన హుజూరాబాద్ గడ్డ రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. శనివారం ఆయన హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ మద్దతుదారులైన నూతన సర్పంచ్‌లను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మిగతా 7లో

## జీజీహెచ్ సూపరింటెండెంట్ దయాల్‌సింగ్ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రభుత్వ జనరల్ (జీజీహెచ్) హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ టీపీ దయాల్‌సింగ్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు.సూపరింటెండెంట్ చాంబర్‌లో డాక్టర్ దయాల్‌సింగ్ బర్త్-డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ కృపాబాయ్ హాజరయ్యారు.శానిటేషన్,సూపర్‌వైజర్ స్టాఫ్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ దయాల్‌సింగ్‌కు ఆసుపత్రి సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హోంగార్డ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హోంగార్డ్ కె.చంద్రయ్య-166 కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ నిధి నుంచి అదనపు డైరెక్టర్ జనరల్ హోంగార్డ్స్ స్వాతిలక్రా మంజూరు చేసిన 15 వేల రూపాయల చెక్కును అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ కార్యాలయంలో హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్,హోంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న,తదితరులు పాల్గొన్నారు.

# 'కృష్ణవేణి'లో పాఠశాలలో

### కూరగాయల మార్కెట్ అండ్ ఫుడ్ ఫెస్ట్..



**గోదావరిఖని, జనంసాక్షి :** పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖనిలో కూరగాయల మార్కెట్ అండ్ ఫుడ్ ఫేస్ట్‌ను శనివారం ప్రారంభించారు.ముఖ్యఅతిథులుగా పాఠశాల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.పాఠశాల ఆవరణలో కూరగాయల మార్కెట్ అండ్ ఫుడ్ ఫేస్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ముచ్చటైన వేషాధారణలో సరసమైన ధరలకు కూరగాయలు..వివిధ రకాలైన వంటకాలను విక్రయించారు.చివరిసారిగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## జూపాక దంపతులకు ఘన సన్మానం

**రామగుండం, జనంసాక్షి :** సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి అంతర్గాం మండలంలోని ఎగ్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన మమత-శ్రీనివాస్‌ను శనివారం ఢిల్లీ యూనివర్సిటీ జే ఎన్‌యు పీడీఎస్‌యు నాయకులు తిరుపతి శాలువాతో ఘన సన్మానం చేసి అభినందనలు..శుభాకాంక్షలు తెలిపారు.



# చనిపోయిన హెడ్‌కానిస్టేబుల్‌కు నివాళి అర్పించిన డీసీపీ



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యల వలన ఇబ్బంది పడుతూ శనివారం తుదిశ్వాస విడిచిన సమాచారం తెలుసుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ గోదావరిఖని ఐబి కాలనీ, నివాసానికి వెళ్లి వారి పార్థివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఆత్మకుశాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థించారు.డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ రాజేంద్ర ప్రసాద్ 1992 బ్యాచ్ లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై 33 ఏన్నేళ్లుగా పోలీసు శాఖలో నిబద్ధతతో, నిజాయితీతో ప్రజాసేవలో అహర్నిశలు శ్రమించారు.విధిని ధర్మంగా భావించి ప్రజల భద్రత కోసం పనిచేశారు.వారి ఆకస్మిక మరణం పోలీసు శాఖకు, కుటుంబ సభ్యులకు, సహచర సిబ్బందికి, పెద్దలోటు. వారి సేవలను చిరస్థాయిగా స్మరించుకుంటామనీ వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము.ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం, ఓర్పు కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం అని డీసీపీ అడ్మిన్ తెలిపారు.పోలీస్ శాఖ తరపున అంత్యక్రియల కోసం అందించె రూ.30వేల చెక్కును కుటుంబ సభ్యులకు అడ్మిన్ అందచేశారు.డీసీపీ అడ్మిన్ వెంట పీసీఆర్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్,రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

## కోల్‌బెల్ట్ ఏరియా చిరువ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా హరీష్‌రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** కోల్‌బెల్ట్ ఏరియా చిరువ్యాపారుల సమావేశం శనివారం గోదావరిఖని స్వాగత్ గార్డెన్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే అధ్యక్షులుగా ఎస్‌కె మొయినుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్‌డి ఇస్మాయిల్‌బాబా, ముఖ్య సలహాదారులుగా ఎండి జాహిద్‌పాష, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె కిషన్‌సింగ్,కోశాధికారిగా ఎండి ముజాహిద్, సలహాదారులుగా బూరుగు వంశీకృష్ణ, సంయుక్త కార్యదర్శి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా నయీమ్, అంకుష్, తాళ్లపల్లి సమ్మయ్య, సందీప్, ఎస్‌డి ఇమామ్, ఎండి సాహిత్‌ను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు, కార్యవర్గాన్ని అతిధులు సత్కరించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు హరీష్‌రెడ్డి మాట్లాడుతూ కార్మిక రంగ క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు.ఎలాంటి ఆపదవచ్చినా వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందని, కాలుష్య కోరల నుండి బయటపడేందుకు, సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నేను చేసే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్‌పాషా,మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, కోఆప్షన్ మెంబర్ తస్లిమా భాను, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మహిళ ఉద్యమకారిణి స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, బొట్ల పోషం, శ్రీహరి, నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్, గౌరె నర్సింగ్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, కదర్ల శ్రీధర్, బండి రాజు, షరీఫ్, అంజయ్య, చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**మల్లాపూర్, డిసెంబర్20 (జనంసాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి, ఒకటో వార్డు సభ్యులు ఉడుగుల శేఖర్, జంగ ద్వావితి ముత్యం, అచ్చ దేవక్క-చిన్న రాజులను అంబేద్కర్ యువజన కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు వారిని సాల్వాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే పోటీలు ఓడిన దళిత దాసరి రాజేందర్ ఎర్ర అశోకులను సాల్వాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై నేను ఎల్లవేళల లో మీతో ఉంటానని అవసరమైన పనులు వెంటనే చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉడుగుల గంగరాజాం ను సర్పంచ్ ఉప సర్పంచ్ వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉడుగుల గంగరాజం, గంగాధర్ బదే రాజయ్య, రాజేందర్, అండెం లక్ష్మణ్, నటకర శాంతయ్య, బందెల గంగారం, అచ్చ పెద్ద రాజం, బదే ,అంబేద్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ కాసిపేట సాంబయ్య



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రామ్ రెడ్డి కాంప్లెక్స్ లో జరిగిన మంథని నియోజకవర్గం లో గెలుపొందిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి, బిజెపి పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ రాజమౌళి గౌడ్, బిజెపి పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి బిజెపి పార్టీ కండువా వేసి ఆరింద మల్లారం మాజీ సర్పంచ్ కాసిపేట సాంబయ్య ని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసిపేట సాంబయ్య మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి పార్టీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజలకు మేలు చేకూర్చే విధంగా వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడిని అయి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి నాయకత్వంలో మంథని మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండ పాక సత్య ప్రకాష్ మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ బిజెపి పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం



**రాయికల్ డిసెంబర్ 20 (జనం సాక్షి):**ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన అందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోపి మాధవి,మాజీ సర్పంచ్ లు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ముల రాధ ఆదిరెడ్డి,చింతలపెల్లి గంగారెడ్డి,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, మండ రమేష్, జకిలేటిహరీష్,ఏనుగంటి రవి,బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం



**ముస్తాబాద్ డిసెంబర్ 20 (జనం సాక్షి)**డిసెంబర్ 22 జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో జరిగిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ కి చెందిన పదవ తరగతి విద్యార్థిని కంతుల అక్షిత ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు యాదగిరి తెలపడం జరిగింది. ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కిషన్ జ్యోత్స్న జ్యోతిరాణి మేడమ్ లు అభినందించడం జరిగింది.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానం



**మల్లాపూర్, డిసెం బర్ 20 (జనంసాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో శనివారం రోజు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ కుమార్ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన చిట్యాల లక్ష్మన్న,ఉపసర్పంచ్ భేతి జగన్ రెడ్డి లను శాల్వాలతో వాళ్ళతో సన్మానించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామానికి సేవ చేయాలనీ నా వంతు అభివృద్ధి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## పన్నుల రూపంలో బోధన్ మున్సిపాలిటీకి రూ రెండు లక్షల 10 వేల ఆదాయం

**బోధన్, డిసెంబర్ 20 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ పన్ను వసూళ్లలో భాగంగా నిర్వహించిన వసూళ్లలో రెండు లక్షల 10 వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తెలిపారు. మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ వసూళ్లకు వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## అభ్యసన ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**బోధన్, డిసెంబర్ 20 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజాంగంజ్ బోధన్ లో ఏర్పాటు చేసిన గణిత శాస్త్ర బోధన%-%అభ్యసన ల్యాబ్‌ను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ గణిత నమూనాలు, బోధన పద్ధతులను ల్యాబ్‌లో ప్రదర్శించారు. గణిత శాస్త్రాన్ని సులభంగా, ఆసక్తికరంగా బోధించేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగప డుతుం దని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఇలాంటి ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, విశ్లేషణ సామర్థ్యం మరింత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు ప్రాయోగికంగా నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎం,పీ,పీ,ఎస్ పాఠశాలను సందర్శించిన రాష్ట్రస్థాయి పరిశీలకులు



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 20 (జనం సాక్షి)**స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్-2025 సర్వేలో భాగంగా శనివారం ఎం.పీ.పీ.ఎస్ నెహ్రూనగర్ లోని పాఠశాలను రాష్ట్ర పరిశీలకులు రంగనాథ స్వామి సి ఎం ఓ సందర్శించి పాఠశాలలోని త్రాగు నీరు,మూత్రశాలలు,నీటి నిర్వహణ,ఇంకుడు గుంత, సోలార్ ప్యానల్, బర్నింగ్ పిట్, కంపోస్ట్ పిట్,బడి తోట, వంటగది మొదలగు అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి ఎస్.హెచ్. వి.ఆర్ సర్వేలో భాగంగా పట్టణ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అందుకోవడం జరిగింది.రాష్ట్రస్థాయి సర్వే లో భాగంగా రంగనాథ్ సందర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, లావణ్య, రజిత, వేద ప్రకాష్ జోషి పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ బలపరిచి, మంథని మండలంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన బట్టుపల్లి గ్రామ సర్పంచ్ భూగొండ స్వరూప - రవి, ఖానాపూర్- సంగేమ్ అరుణ-గట్టయ్య, ఉప్పట్ల-కాసిపేట వెంకటమ్మ (కుమారుడు బాపు), బిట్టుపల్లి - పోగుల లావణ్య -మహేందర్, పుట్టపాక - కన్నూరు రాజబాబు, కన్నాల-గుడిసె గట్టయ్య, నాగేపల్లి- గుమ్మడి సమ్మయ్య, గుంజపడుగు- దండవేన సంధ్య-బానేష్, నగరంపల్లి-నాతరి లత- శ్రీనివాస్ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి, ఆరెంద - జాడి రామస్వామి, పుట్టపాక వార్డు సభ్యులు కన్నూరి సుదర్శన్ లను మంథని మండల యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఉదరి శంకర్, కొండ మహేందర్,ఎరుకల సురేష్, సత్యనారాయణ రెడ్డి, శీలం ప్రభాకర్, చాట్లపెల్లి రాజయ్య తదితరులు ఉన్నారు.

## నలందలో విద్యార్థుల ఆంగ్ల బోధన నైపుణ్యాలు



**ఆర్మూర్,డిసెంబర్ 20(జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి నలంద పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అనుభవ పూర్వక ఆంగ్ల బోధన నైపుణ్యాలను శనివారం నిర్వహించారు. ఇందులో ఒకటవ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈఈఎల్ ఇంచార్జ్ కిషోర్ పాఠశాల యజమాన్యం వేదిక పైకి ఆహ్వానించి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థిని విద్యార్థులుఎస్సే రైటింగ్,కన్వర్జేషన్ స్కిల్స్,డిబేట్,స్టోరీ టెల్లింగ్, సింగింగ్ సాంగ్స్,స్పీచెస్,గ్రూప్ డిస్కషన్ లలో చురుగ్గా పాల్గొన్నారు. నైపుణ్యాలను ఆంగ్ల శాస్త్ర ఉపాధ్యాయులు అనంతరావు,సరిత,సమీర్, ప్రవళిక.ప్రవంతి అద్భుతమైన మెలకువలను విద్యార్థులకు అందించారు. విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల యజమాన్యంచే ప్రశంస పత్రాలను అందుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ నేటి తరంలోవిద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాముఖ్యత గురించి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తండ్రియాల ఎక్స్ రోడ్ నుండి ఊర్లోకి నూతన సర్పంచి తారు రోడ్డు మారమ్మతులు



**కథలాపూర్, డిసెంబర్ 20,(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని తాండ్రియాల %శ% రోడ్ నుండి తాండ్రియాల గ్రామానికి వెళ్ళే రోడ్డు మార్గం వాగు దగ్గర దెబ్బతినగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జంగ శివాని రంజిత్ దానికి మరమ్మత్తు చర్యలలో భాగంగా మట్టితో గుంతలు నింపి చదును చేయించడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు పాల్గొనడం జరిగింది.

## రుద్రంగిలో సెస్ అధికారుల పొలంబాట



**రుద్రంగి డిసెంబర్ 20 (జనం సార్)**రుద్రంగి మండల కేంద్రంలో శనివారం స్థానిక సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం ఆధ్వర్యంలో సెస్ అధికారులతో కలిసి పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా రైతులకు విద్యుత్తు మీటర్ బాక్స్ లపై ట్రాన్స్ఫార్ లపై విద్యుత్తు టారీాపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం మాట్లాడుతూ... రైతులు పొలంపని నిమిత్తం విద్యుత్తు సరపరా చేసే స్టార్టర్ బాక్సులు ప్లాస్టిక్ బాక్సులు వాడాలని,ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న స్థానిక సెస్ ఆఫీసులో సంప్రదించాలని విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ లు సబ్సిడీపై అందిస్తున్నామని,రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొలంలో ట్రాక్టర్ తో దున్నేటప్పుడు కరెంటు పోలు సపోర్ట్ వైర్లు లేకుండా జాగ్రత్త పడాలన్న రైతులకు ఏమైనా సమస్యలు తమను సంప్రదిస్తే రైతుల సమస్యలు ఎప్పట కప్పటికీ పరిష్కరిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో సెస్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ధర్యాపూర్ సర్పంచ్‌కి ఘన సన్మానం

**ముత్తారం డిసెంబర్ 20(జనంసాక్షి)** ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ రాపెల్లి రాజయ్య ను శనివారం తెలంగాణ ఉద్యమకారుల మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి సన్మానించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలే పరిష్కారంగా గ్రామ అభివ ృద్ధిని చేస్తూ వ్యక్తిగతంగా, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని వచ్చేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరుపాటి దేవేందర్ రెడ్డి, మండల కిషన్ రెడ్డి, కాసు సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు



# గణితమే జీవిత గమనం

## మండల విద్య అధికారి ఆంధ్రయ్య



**కమ్మరపల్లి20డిసెంబరు( జనంసాక్షి)**విద్యార్థుల్లో చాలా మందికి గణితం అంటే ఒక భయం ఉంటుందని దానిని అధిగమిస్తే వ ంంచి ఫలితాలు పొందవచ్చని మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య అన్నారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకుని కమ్మర్పల్లి ఎమ్మార్సీలో మండల స్థాయి గణిత ప్రతిభ పాఠవ పరీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గణితం యొక్క గొప్పతనాన్ని వివరించారు.గణిత సబ్జెక్టులో పూర్తిస్థాయి పట్టు సాధిస్తే అన్ని అంశాలను ముందంజలో ఉండవచ్చని స్పష్టం చేసారు. పదవ తరగతి పరీక్షలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేయాలని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ గణితపురం రాష్ట్ర సలహాదారులు కోనాపూర్ ప్రధానోపాధ్యాయులు చౌడారాపు రాం ప్రసాద్ విద్యార్థులందరికీ గణిత ఫార్ములాలు అందజేశారు. మండల స్థాయిలో ఆంగ్ల మధ్యమం లో చౌట్పల్లి విద్యార్థులు ఎస్ ప్రణవి, సిహెచ్ మధుప్రియ,బి ప్రణవి, వై సోమిత్ లు వరుసగా మూడు స్థానాలు సాధించి జిల్లాకు ఎంపికయ్యారు. తెలుగు మాధ్యమంలో కే లికిత, ఏం రచిత కే గంగాదేవిలు వరుసగా మూడు స్థానాలు సాధించి జిల్లా ఎంపికయ్యారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నేత జూపల్లి సందీప్ రావు జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,డిసెంబర్ 20(జనంసాక్షి) : బిఆర్ఎస్ సీనియర్ నేత గర్రెపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు జన్మదిన వేడుకలు శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జూపల్లి సందీప్ రావు ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాజకీయ రంగంలో ఉన్నత పదవులను చేపట్టాలని కోరారు. జూపల్లి సందీప్ రావు అన్ని వర్గాల నేతగా గుర్తింపు పొంది ప్రజల ఆధార అభిమానాలకు పాత్రులు అయ్యారన్నారు. జూపల్లి సందీప్ రావు కుటుంబానికి భగవంతుడు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగజేయాలని దాసరి మనోహర్ రెడ్డి భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, అరుణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్,డిసెంబర్ 20(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఈ వర్షిత,టి అభిజ్ఞ శ్రీ, ఏం సంప్రీత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హైదరాబాదు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం



**మంథని, (జనంసాక్షి) :** రైతులకు వరి ధాన్యానికి 500 బోనస్ రూపాయలను ఇచ్చినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందరరేగా మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదల వెంకన్న,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కొండా శంకర్, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, సర్పంచ్ భూగొండ రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టేదాన్ని తుచ తప్పకుండా ఈ సంవత్సరం కూడా రైతులందరికీ క్వింటాల్ 500 రూపాయలు వారి యొక్క ఖాతాలలో నిన్నటి రోజు నుండి జమ చేయడం జరుగుతుందనీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతులందరి మేలుకోరీ అకాల వర్షాలతో రైతులకు దిగుబడి తక్కువ వస్తున్నందున ఈ బోనస్ అనేది రైతులకు గొప్ప వరం లాంటిదని నాయకులు కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికల సందరరేగా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే వరిధాన్యానికి క్వింటాల్ కి 500 రూపాయలు బోనస్ వేయడంతో కళ్ళల్లో రైతుల ఆనందం కలిగించే విషయం అని నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచినటువంటి మంథని మండలంలోనే 35 సర్పంచులకు గాను 30 సర్పంచులను అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించడం జరిగిందనీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, నూతన సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకు లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ దాసరి సతీష్‌ను ఘనంగా సన్మానించిన దళిత సంఘాల నాయకులు



సుల్తానాబాద్,డిసెంబర్ 20(జనంసాక్షి) : మండలంలోని నీరుకుల్లా గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువనేత దాసరి సతీష్ ను శనివారం ప్రభుత్వ పాఠశాలలో దళిత సంఘాల నాయకులు, మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, దళిత సంఘాల నేతలు న్యాతరి ప్రభాకర్ న్యాతరి శ్రీనివాస్ సంకనపల్లి లక్ష్మయ్య రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య రిటైర్డ్ హెచ్ఎం ఆర్నకొండ నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నేత చిలుక రాజేశం తదితరులు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్ గా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడాలని సూచించారు.

## కొలనూర్ గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్యను ఘనంగా సన్మానించిన దళిత సంఘాల నేతలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 20(జనంసాక్షి)** : ఓదెల మండలం కొలనూరు గ్రామ సర్పంచ్గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన పల్లె కనకయ్యను శనివారం దళిత సంఘాలనేతలు, మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, దళిత సంఘాల నేతలు న్యాతరి ప్రభాకర్ న్యాతరి శ్రీనివాస్ మాజీఎంపిటిసి సభ్యులు సంకనపల్లి లక్ష్మయ్య రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య రిటైర్డ్ హెచ్ఎం ఆర్నకొండనరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నేత చిలుక రాజేశం తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి బోకియో అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన పల్లె కనకయ్య ప్రజాసేవలో నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. కొలనూరు గ్రామపంచాయతీని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేయాలని సూచించారు. ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవికాలాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ ప్రజలకు సర్పంచ్ పల్లె కనకయ్య ఆదర్శంగా నిలవాలని కోరారు.

## కాట్నపల్లి గ్రామ సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్కు ఘన సన్మానం



సుల్తానాబాద్,డిసెంబర్ 20(జనంసాక్షి) : మండలంలోని కాట్నపల్లి గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన ఓగుల పూజ రాజేందర్ ను పలువురు శుభాకాంక్షలు తెలిపి,శాలువతో సత్కరించారు. సత్కరించిన వారిలో తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,న్యాతరి దేవేందర్, ఆరెపల్లి రత్నం, ఆసంపల్లి శంకరయ్య, క్యాదాశి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత న్యాతరి దేవేందర్ మాట్లాడుతూ ఓగుల పూజ రాజేందర్ సర్పంచ్ గా ఐదు సంవత్సరాల కాలంలో కాట్నపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఓగుల పూజ రాజేందర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాకుండా గ్రామ కనీస సౌకర్యాలు కల్పిస్తారని తన ఆశాభావాన్నివ్యక్తం చేశారు.

## అన్నయ్య గౌడ్‌కు పరామర్శ



**సుల్తానాబాద్,డిసెంబర్ 20(జనంసాక్షి) :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాయలింగు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం కరీంనగర్ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, పొన్నం సత్యం గౌడ్, పడాల స్వామి గౌడ్ తదితరులు అన్నయ్య గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.

### యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు

# అవగాహన కల్పించిన ఎడపల్లి ఏవో



**ఎడపల్లి, డిసెంబర్ 20 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాన్ని గుర్తించి ఎలాంటి ఆందోళన చెందకుండా యూరియా అందించే విధంగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ పై ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన యూరియా బుకింగ్ గురించి వివరించారు. మీ మొబైల్ నంబర్ను ఉపయోగించి (రైతు/పౌరులు) యూరియా బుకింగ్ అప్లికేషన్లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకు ఎవరైనా తనిఖీ చేయవచ్చు. యూరియా బుకింగ్ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు, నాన్-పట్టా / ఎన్డీఎస్ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ను సురక్షితం చేయడానికి, మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్కు ఒక వన్-టైమ్ పాస్వర్డ్ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్ టైమ్ స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసు కోవచ్చు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తయిన తర్వాత, మీ రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించ బడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడానికి, మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్పెల్స్) విభజించబడ్డాయి:

జీ) 0 నుండి 1 ఎకరం: 1 స్పెల్
ఎ) 1 నుండి 5 ఎకరాలు: 2 స్పెల్స్ (రెండు స్పెల్స్ మధ్య 15 రోజుల వ్యవధి)
ఇ) 5 నుండి 20 ఎకరాలు: 3 స్పెల్స్ (రెండు స్పెల్స్ మధ్య 15 రోజుల వ్యవధి)
ట) 20 ఎకరాల కంటే ఎక్కువ: 4 స్పెల్స్ (రెండు స్పెల్స్ మధ్య 15 రోజుల వ్యవధి)

9) జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా ఖంఅూ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం మీకు ఉంది. మీరు మీ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు (ఉదాహరణకు, 1 ఎకరానికి 3 బ్యాగులు కేటాయించినట్లయితే, మీరు మూడు వేర్వేరు రిటైలర్ల నుండి 3 బ్యాగులు కొనుగోలు చేయవచ్చు). దయచేసి గమనించండి, సాగు ట్యాబ్లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీలు లేదు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్గా ఉంటుంది. ఆ తర్వాత, ఉపయోగించకపోతే స్టాక్ను తిరిగి సిస్టమ్ లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ వివరించారు.

### యూరియా డిస్ట్రిబ్యూషన్ కొరకు

# "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్"..

**జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్..**

**జమ్మికుంట, డిసెంబర్ 20 (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంట కాలానికి సంబంధించిన యూరియా డిస్ట్రిబ్యూషన్ కొరకు "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్"ను తీసుకురావడం జరిగిందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. శనివారం మడిపల్లి, నాగంపేట్, తనుగుల గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ఖాదర్ హుస్సేన్,ఏఈఓ లు రాంప్రసాద్, మహేందర్, అచ్యుత్లు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ యొక్క యాప్ ను రైతులు వారి మొబైల్లో ఇన్స్టాల్ చేసుకుని భూమి పట్టా పాస్ బుక్ కు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయి యూరియా బస్తాలను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే భూమి విస్తీర్ణాన్ని, పంట రకాన్ని బట్టి ఎరువుల మోతాదును ఈ యాప్ లో నిర్ణయించడం జరుగుతుందన్నారు. పంట భూమి ఆధారంగా మీకు అవసరమైన యూరియా బ్యాగుల సంఖ్య యాప్లో చూపిస్తుందన్నారు. అవసరమైన బ్యాగుల సంఖ్య ఎంటర్ చేసి స్టాక్ ఉన్న డీలర్ షాప్ను ఎంపిక చేసి బుకింగ్ కన్ఫర్మ్ చేయాలన్నారు. బుకింగ్ చేసుకున్న యూరియా బస్తాలను 24 గంటలలో దుకాణానికి వెళ్లి కొనుగోలు చేసుకోవచ్చునన్నారు. 1 ఎకరం విస్తీర్ణం ఉన్న రైతు 1 స్పెల్ లో, 1 ? 5 ఎకరాలు ఉన్న రైతు 2 స్పెల్స్, 5 ? 20 ఎకరాలు ఉన్న రైతు 3 స్పెల్స్, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతు 4 స్పెల్స్ , ఇలా ప్రతి స్పెల్ మధ్య 15 రోజుల గ్యాప్ తో బస్తాలను కొనుగోలు చేయవచ్చునన్నారు. పట్టాదార్ పాస్బుక్ కలిగిన రైతులే కాకుండా, కౌలు రైతులు, పట్టాదార్ పాస్బుక్ లేని రైతులు కూడా యూరియా బస్తాలను కొనుగోలు చేయ వచ్చునన్నారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుంది. డీలర్ షాప్ల వద్ద గందరగోళం, క్యూ లైన్లు తగ్గుతాయి. పంట, భూమి విస్తీర్ణం ఆధారంగా న్యాయమైన కేటాయింపు జరుగు తుంది. ముఖ్యంగా కౌలు రైతులకు కూడా యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ యాప్ యూరియా కొనుగోలు కొరకు మాత్రమే నిర్దేశించ బడినదన్నారు. ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించి వారి అనుమానాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.






## సుద్దాల సర్పంచ్ ఓజ్జ సంపత్ యాదవ్కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
మండలంలోని సుద్దాల గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన ఓజ్జ సంపత్ యాదవ్ను శనివారం మాజీ మార్కెట్ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన, అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపత్ యాదవ్ సర్పంచ్ పదవి కాలంలో సుద్దాల గ్రామం ఎంతో అభివృద్ధి పథంలోకి వెళుతోందని అన్నారు.

## గణిత ప్రతిభా పరీక్ష పోటీలలో విజేతలు

సీహెచ్ అక్షయ ( కేజీబీవీ అకునూర్), తృతీయ స్థానం జె.లహరి (జడ్పీహెచ్ఎస్ గొడిశాల) నిలిచారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి, టిఎమ్ఎఫ్ అధ్యక్షులు వి, శివకుమార్ , ప్రతినిధులు అభినందించారు. గణితంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పరీక్షలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రతిభా పరీక్షలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తోందని ఉపాధ్యాయులు అభిప్రాయ పడ్డారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.



## అంగరంగా వైభవంగా అయ్యప్ప పడిపూజ

**కరీంనగర్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :**
తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. బోనాల కనుకయ్య?విజయ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాపడి పూజ మహోత్సవం, అయ్యప్ప స్వామి వ్రత దీక్షల సారాన్ని ప్రతిబింబిస్తూ భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. శాస్త్రోక్త విధానంలో, శ్రీ శాస్తా అర్చన రత్నం బ్రహ్మశ్రీ శ్రీ సంకేపల్లి భరత్ కుమార్ శర్మ (బాలు) గురుస్వామి (శ్రీ సుబ్రమణ్య స్వామి ఉపాసకులు) వారి వైదిక నిర్వహణలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను అంతర్ముఖులను చేశాయి. దీక్ష, నియమాలు, సమానత్వ భావనను ప్రతిపాదించే అయ్యప్ప తత్వం - కుల, మత భేదాలకు అతీతంగా అందరినీ ఒక్కటిగా నిలబెట్టే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా చాటింది. ఈ వేడుకలకు అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భక్తులతో కలసి స్వామి దర్శనం చేసుకుని, గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొనడంతో మహాత్మా నగర్ పరిసరాలు శరణుఘోషలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సూర్య దినపత్రిక బ్యూరో బోనాల వెంకటేష్, ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో బోనాల మల్లికార్జున్, జనగామ రాజేంద్రప్రసాద్, కంటాయపాలెం వంశీకృష్ణతో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో

## రికార్డులను తనకి చేసిన ఆర్జెడి కె.సత్యనారాయణ రెడ్డి..

**జమ్మికుంట, డిసెంబర్ 20 (జనంసాక్షి):**
హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలను వరంగల్ ఆర్జేడి కె.సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం బాలుర ఉన్నత పాఠశాలలో గల గణిత ల్యాబ్ ను బోధనా సామాగ్రిని విద్యార్థినీ, విద్యార్థుల కృత్యాలను (ఆక్టివిటీ) తయారు చేసిన టి.ఎల్.ఎం.(బోధన సామాగ్రిని) ప్రత్యేకంగా తిలకించారు. విద్యార్థులు తయారుచేసిన గణిత బోధన సామాగ్రిని చూసి విద్యార్థుల ప్రతిభా పాఠవాలను ఆర్.జె.డి గుర్తించి అబ్బుర పోయారు. సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశ బోధన పరిశీలించారు. నెలవారీ విషయ ప్రణాళికలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుకు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోవిధిగా లైబ్రరీ (గ్రంథాలయం) ని విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా సూచన చేశారు. విధిగా ఒక గంట సమయాన్ని గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు పఠించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గణితం సబ్జెక్టులో ఖాన్ అకాడమీకి అనుగుణంగా విద్యా లక్ష్యాలను సాధించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికమైన ఆహారం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే విధంగా చూడాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రత వాతావరణంలో ఉండే విధంగా చూడాలని సిబ్బంది కి తగు సూచనలు చేశారు. అనంతరం రిజిస్టర్లు,రికార్డుల తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు పై ఆర్.జె.డి. వరంగల్ కె.సత్యనారాయణ రెడ్డి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి

# దుష్ప్రచారంతో కాంగ్రెస్‌ను బలహీనపర్చలేరు

○ మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్‌ల గెలుచుకుంది

○ అభివృద్ధి పనులు ప్రతిపక్షాలకు కనిపించడంలేదా

○ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆగ్రహం



**హుస్నాబాద్ చిగురుమామిడి డిసెంబర్ 20 (జనంసాక్షి):**

చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలను సాకుగా చూపుతూ కాంగ్రెస్ బలహీనపడిందని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. చిగురుమామిడి మండలంలో విపక్షం కంటే అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకున్న విషయాన్ని మార్చిపోవద్దని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చిగురుమామిడి మండలం నుంచే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రజలు భారీ మెజార్టీ అందించారని,గ్రామ స్థాయి ఎన్నికల్లో స్థానిక అంశాలు, వ్యక్తిగత సంబంధాలు ప్రభావం చూపుతాయని, వాటిని రాజకీయంగా వక్రీకరించడం తగదన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు తనపై బురదజల్లుతున్నారని, తనపై వస్తున్న అవినీతి ఆరోపణలు పూర్తిగా నిరాధారమని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఏ అధికారిక విచారణలోనూ ఎలాంటి అక్రమాలు నిరూపితం కాలేదని, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకే ప్రత్యర్థులు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో మండలంలో మార్కెట్ యార్డులు, రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని వివరించారు. మంత్రికి, తనకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల్లో వాస్తవం లేదని, తామంతా సమన్వయంతోనే పని చేస్తున్నామని చెప్పారు.?ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం కేవలం రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నదేనని ఆయన విమర్శించారు. “చేయి చేజారింది” అంటూ ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను కార్యకర్తలు నమ్మవద్దని కోరారు. ప్రజలు అభివృద్ధి వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తన సత్తా చాటుతుందని తిరుపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు,ఉల్లంపల్లి సర్పంచ్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరుశురాములు, ఎండి కుత్బుద్దీన్, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గొట్టె రఘు బాబు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇండిపెండెంట్ సర్పంచ్

### టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరు వెంకట్

**వీణవంక డిసెంబర్ 20 (జనంసాక్షి)**


వీణవంక యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ దూడపాక త్రివేణి రాజు ఇండిపెండెంట్ గ్రామ సర్పంచ్ గా గెలిచారు,శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని నూతన సర్పంచులు గెలిచిన సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ముఖ్య అతిథిగా ఇల్లంతకుంట మండలంలోని సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇండిపెండెంట్ గా గెలిచిన రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా బల్మూరు వెంకట్ సర్పంచ్ అభ్యర్థి త్రివేణి రాజుకి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దూడపాక త్రివేణి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆకర్షితులై గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరామని వారన్నారు.ఈ కార్యక్రమంలోని వీణవంక కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి ఘన స్వాగతం..

**జమ్మికుంట, డిసెంబర్ 20 (జనంసాక్షి):**

హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట,ఇల్లందకుంట మండలాలకు శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాగా పార్టీ శ్రేణులు బాణాసంచాలు పేల్చి ఆయనకి ఘన స్వాగతం పలికారు.అనంతరం జమ్మికుంట పట్టణ పరిధిలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి బైక్ ర్యాలీ తో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చేరుకోగా అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు స్వామివారి చిత్రపటం ఎమ్మెల్సీకి అందించి వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. తదుపరి ఇల్లంతకుంట కళ్యాణ మండపంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి,మాజీ జడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం,జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య,ఏఎంసి డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పినిశెట్టి ప్రకాష్ ,మహిళా కార్యకర్తలు,మండల పార్టీ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






### మేముసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## డిక్షనరీల పంపిణీ

### డాక్టర్.నవీన్ కుమార్ గైని

**బోధన్, డిసెంబర్ 20 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం ఎరాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో చదువుతున్న 6తరగతి విద్యార్థుల నుండి 10తరగతి వరకు ప్రతి విద్యార్థికి మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డిక్షనరీలను సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నవీన్ కుమార్ గైని అందించారు. ప్రతీ విద్యార్థి ఆంగ్లభాషలో ప్రావీణ్యం పొందేలా ఈ నిఘంటువు లు దోహదపడతాయాని ఆయన అన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు. మేముసైతం ద్వారా గత 15 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ పాఠశాల అభ్యున్నత్తికి తొడ్పాటునందిస్తామని సంస్థ వ్యవస్థాపకులు డా.నవీన్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, కాట్రగడ్డ భారతి, ఉదయలక్ష్మి, శ్రీ లక్ష్మి, సునీత, యామిని, చంద్రశేఖర్ సంస్థ సభ్యులు నితిన్, సాయికుమార్ లు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఇన్‌ఛార్జిగా పి.సురేందర్ రెడ్డి

**ముత్తారం, డిసెంబర్ 20 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సింగల్ విండో పాలక వర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన క్రమంలో ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఇన్‌ఛార్జిగా పి.సురేందర్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలను స్వీకరించారు.మంథని ఫీల్డ్ డిసిఓలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగుతున్న ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల రైతులకు ఎరువుల పంపిణీ రుణాల మంజూరు వంటి కార్యకలాపాలను పర్యవేక్షించి సక్రమంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

### బిసి స్టడీ సర్కిల్ లో శిక్షణ పొంది

## గ్రూప్ 3 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు

**ముస్తాబాద్ డిసెంబర్ 20 (జనంసాక్షి)**

జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తీసుకొని ఉద్యోగాలు సాధించిన 5 గురు అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మరియు వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని సౌజన్య విజేతలకు చిరు సత్కారం చేశారు. పి.శ్రావణ్ కుమార్, వి.సాయి కృష్ణ, జి.నాగరాజు,కే. మల్లేష్, వై.రఘువరన్ ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ బీసీ స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల వారికి మేము చాలా రుణపడి ఉంటామని తెలిపారు బీసీ స్టడీ సర్కిల్ అభ్యర్థులుగా మేము గర్వపడుతున్నాం అన్నారు. ఉచిత శిక్షణ,లైబ్రరీ,వీక్లీ టెస్ట్ లు గ్రాండ్ టెస్టు,మాక్సిన్ లు,నాణ్యమయిన బోధకులచే విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి చెప్పారు. ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారిని డి బి సి డి ఓ సౌజన్య అభినదించారు. ఇట్టి కార్యక్రమములో కోఆర్డినేటర్ హరీష్, సురేష్, కిరణ్మయి, నరేష్, మురళి, ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.



### ఆరోగ్యకరమైన జీవితం
# సుసంపన్నమైన జీవితం

**కథలాపూర్, డిసెంబర్ 20,(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం లోని శనివారం రోజు సిరికొండ గ్రామంలో శ్రీ మ్యాదారవేణి రామాంజనేయులు ఆధ్వర్యంలో అభయ హాస్పిటల్ కోరుట్ల వారిచే నిర్వహించినటువంటి ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన రావడం జరిగింది.ఈ క్యాంపులో ఆరోగ్య తనిఖీలు చేయించుకున్న వృద్ధులు, వికలాంగులు, మహిళలు, పెషేంట్లు వారు పొందిన ఆరోగ్య సేవలకు సంతోషం వ్యక్తం చేసి ధన్యవాదములు తెలిపారు. దీనికి గాను యువకుడు మ్యాదరవేణి రామాంజనేయులు అందించిన సేవలను మెచ్చి అభినందించి ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సిరికొండ గ్రామ సర్పంచ్ ముదాం రవి, విడిసి చైర్మన్ కందారి కిషన్ శాలువాతో చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దొప్పల జలంధర్, గాండ్ల స్వామి,ఆకుల నర్సయ్య,చుక్క దేవరాజం, ప్రభురాజ్ కిషోర్, దివ్వి రాజు, ముజీబ్,బుదగుండ్ల పరమేశ్వర్,గాంధారి శ్రీనివాస్, మల్యాల శ్రీనివాస్, దులూరి శ్రీధర్, ముంజ నవీన్,ముంజ



వెంకటేష్,నిమ్మ రాజు,గద్దం శేఖర్,పాలేపు హరీష్,అల్లే రాందాస్, గట్ల మహేష్, దొమ్మటి శ్రీధర్,పుప్పాల శంకర్,కోడిపెల్లి జ్యోతి బాబు,తెడ్డు జగదీష్, శనిగారపు ప్రశాంత్, అలాగే గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

**మానవ సేవయే మాధవ సేవ**
నోట్ : డాక్టర్ పేరు శివ కృష్ణ ఎండీ జనరల్ ఫిజిషియన్ ఓపీ :- 175 ఉచిత బీపీ, షుగర్, ఈసీజీ, సీబీపీ, పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

# చెస్ ఆట ద్వారా మానసిక వికాసం
### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**మల్లాపూర్, డిసెంబర్20 (జనంసాక్షి)**
మండలం లోని సాతారం మల్లాపూర్ గ్రామం మరియు జిల్లా పరిషత్ పాఠశాలలలో చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమంఎమ్మెల్యే సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు సెల్ఫోన్కు బానిసలు కాకుండా,చెస్ ఆట ద్వారా మానసిక వికాసం, ఏకాగ్రత, క్రమశిక్షణ, విశ్లేషణాత్మక ఆలోచనశక్తి పెంపొందించు కోవాలని తెలిపారు.చెస్ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అద్భుతమైన మేధోక్రీడ అని పేర్కొన్నారు..చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సహకారంతో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు అందే విధంగా ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు చెస్ బోర్డుల పంపిణీ పూర్తిచేశామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి సాతారం అందించిన మల్లాపూర్ మండల వాసి చౌదారం రవికుమార్ వారి తల్లిదండ్రులు కు మరియుచెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటికి,రవి మయిరెడ్డికి,మరియు చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సభ్యులందరికీఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, గ్రామాల్లోని యువతీ?యువకులు చెస్ ద్వారామానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మకసామర్థ్యంపెంపొందించుకునేలా భవిష్యత్తులో కూడా చెస్ బోర్డులు మరింతగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కోరుట్ల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో విద్య, క్రీడలు, యువత అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని ఇలాంటి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాతారం సర్పంచ్ పోతవేణి కిషన్ గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, తాజా మాజీ ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్ వార్డు సభ్యులు మండల విద్యాధికారి దేవేందర్ రెడ్డి, శ్రీహరి ప్రధానోపాధ్యాయులు గ్రామాల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ అభివృద్ధి కమిటీ కట్కం బుచ్చిరెడ్డి, పోతర్ల ప్రవీణ్ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### హుజూరాబాద్ గడ్డ
# రుణం తీర్చుకుంటా

బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. రాజకీయంగా తనకు గుర్తింపు తెచ్చింది హుజూరాబాద్ నియోజకవర్గమే అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి, గెలుపొందిన సర్పంచులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ కోటాలో నిధులను కేటాయించి హుజూరాబాద్ ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి పాటుపడతానన్నారు. కాంగ్రెస్ ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని విమర్శించారు. వాటిని ప్రజలు తిప్పి కొట్టి కాంగ్రెస్ సిద్ధాంతాల వైపే నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వెంకట్ అభిమానులు పాల్గొన్నారు.

# కథలాపూర్ టూ కోరుట్ల మార్గమధ్యలో పాసుపోర్టు పైల్ పడిపోవడం జరిగింది
### చింతకుంట గ్రామం బోధస్ నర్సయ్య



**కథలాపూర్, డిసెంబర్ 20, (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామం అయిన బోధస్ నరసయ్య సన్నాఫ్ లక్ష్మయ్య గ్రామం చింతకుంట నుండి కథలాపూర్ మీదుగా కోరుట్ల కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ సర్టిఫికెట్లు గల ఫైలు ఎక్కడో పడిపోయింది తిరిగి మళ్ళీ రిటర్న్ వచ్చి వెతకగా ఎక్కడ కనిపించడం లేదు ఆ ఫైల్లో ఒరిజినల్ ఆధార్ మరియు పాస్పోర్టు, ఓటర్ ఐడి ఉన్నాయి అందులో కె 6799814 నెంబర్ గల పాస్పోర్టు కలదు . డేటు ఆఫ్ ఇష్యూ టు 02/01 2014 మరియు డేట్ అఫ్ ఎక్స్పైర్ 01/01/2024. ఎవరికైనా దొరికినోచో బోదాస్ నరసయ్య సెల్ నెంబర్ 9701535711 కీ ఫోన్ చేసి తెలుపగలరు.

# జి రామ్ జి బిల్లుతో వ్యవసాయ కార్మికులకు తీవ్ర నష్టం..
### జి.రామ్.జి బిల్లును ఉపసంహరించుకోవాలి..
### సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ..



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 20 (జనంసాక్షి) :** కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో జి.రామ్.జి ఉపాధి హామీ బిల్లును ప్రవేశపెట్టిందని, వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించు కోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జి.రామ్.జి, బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో జి.రాం.జీ పేరుతో బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలనే ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని మహాత్మా గాంధీని అవమానపరిచే ఈ ఆలోచన తుది రూపం జి.రామ్. జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు. జి.రామ్.జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా మార్పు చేశారని వారు విమర్శించారు.తక్షణమే జి.రామ్.జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ , జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ , శ్రీరాముల రమేష్ చంద్ర , సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు , సిపిఎం నాయకులు నక్క దేవదాస్ , ఎలిగేటి శ్రీనివాస్ , బింగి సంపత్ , స్వర్గం శేఖర్ , సూరం వీరేశం. తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు అనాధలకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి యువత

ముస్తాబాద్ డిసెంబర్ 20 (జనం సాక్షి)
ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వర రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల స్థానిక యువత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు గంభీరావుపేట మండలంలోని మా స్వచ్ఛంద సంస్థలో ఉంటున్నటువంటి పేదలకు ముస్తాబాద్ కి చెందిన బిజెపి యువకులు అక్కడ ఉంటున్న వృద్ధులకు అనాధలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముస్తాబాద్ మండలంలోనే మేజర్ గ్రామ పంచాయతీ నీ భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం శుభసూచకం అన్నారు. నేటి నుండి ముస్తాబాద్ గ్రామపంచాయతీకి మంచి రోజులు వచ్చాయన్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ అండదండలతో మండలం లోని ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ముందు వరుసలో ఉంటాదన్నారు. గతంలో ఆయన ముస్తాబాద్ మండలంలో జెడ్ పి టి సి గా ఉన్నప్పుడు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అదే తరహాలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తంగా ఓ రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు మట్ట వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో మా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మలుగారి నర్సాగౌడ్ తో పాటు బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,గంగాల రాజేష్, దీటి కిరణ్,రంజాన్ వెంకటేష్, దీటి రాహుల్,బండి ప్రశాంత్, అబ్రమేని అరుణ్ కుమార్,పర్స అఖిల్,లు పాల్గొన్నారు.



## ప్రశంస పత్రం అందుకున్న తాసిల్దార్ కు ప్రత్యేక అభినందనలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రజావాణి రెండో వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు కు ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష× ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచిన కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించిందని, భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబర్చాలని, పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం లో ముందంజలో ఉందని, ప్రశంసిస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

### బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి డిసెంబర్ 20 :** రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, ఇతర అధికారులతో కలిసి నిజామాబాద్ నగర శివార్లలో తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా సమీపంలోని సుఖ్ జిత్ స్టార్చ్ మిల్ వద్ద, బోధన్ రోడ్డు లోని ఎన్.ఎన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల ప్రధాన రహదారులను సందర్శించారు. పై ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి పోలీస్, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ముఖ్యంగా బోధన్ రోడ్ ఎన్.ఎన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వద్ద గడిచిన మూడు సంవత్సరాల వ్యవధిలోనే రోడ్డు ప్రమాదాలలో 19 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా ప్రమాదాల తీవ్రతపై కలెక్టర్ ఒకింత ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాద ఘటనలలో అత్యధిక మరణాలు చోటుచేసున్న వాటిలో నిజామాబాద్ జిల్లాలోని ఈ ప్రాంతం 20వ స్థానంలో ఉందన్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి, రోడ్డు విస్తరణ పనులు జరిపించాలని ఆర్ అండ్ బీ, పోలీస్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలన్నారు. మానిక్ బండార్ సమీపంలోనే కాకుండా, జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఎం.వీ.ఐ డి.శ్రీనివాస్, ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్, ఈదార్ మేనేజర్ హర్ష తదితరులు ఉన్నారు.

# సురక్షిత డ్రైవింగ్‌తో రహదారి ప్రమాదాల నివారణ

ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ తన రక్షణ చర్యలను చేపట్టాలని మంత్రి సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వాహన చోదకులందరూ సీట్ బెల్ట్, హెల్మెట్ లు ధరించేలా పర్యవేక్షణ ఉంచాలని మంత్రి తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆర్డ బీ, మరియు పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూరోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను నెల రోజులకే పరిమితం కాకుండా అనే నిజం నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలు రెగ్యులర్ గా ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని అన్నారుసగటున రోజుకు 18 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం సురక్షిత డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పర్యవేక్షణ వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సిఎస్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ఎంపిడిఓ జి.లలిత సస్పెన్షన్

అప్పటి కమాన్ పూర్ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన జి.లలిత కు అవినీతి డబ్బులు వాటా పంపినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి వాంగ్మూలం, ఫోన్ పే స్క్రిన్ షాట్స్ సమర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. పిడి హౌసింగ్ జే. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి రిపోర్ట్ అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, ఎం.తిరుపతి వాంగ్మూలం సంబంధించి జి లలిత ఎంపీడీవో పై చేసిన ఆరోపణలకు ఆధారాలు లభించాయని, పీడీ హౌసింగ్ చేపట్టిన విచారణకు ఎంపీడీవో జి లలిత నుంచి సహకారం లభించ లేదని రిపోర్ట్ సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పిడి హౌసింగ్ అందించిన రిపోర్ట్ అందుబాటులో ఉన్న సాక్షాల పరిశీలన మేరకు ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి, సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్టాఫ్ అందరూ ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ డా. కె. శ్రీధర్, ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ అనిత ప్రియదర్శిని, పద్మ, హెడ్ నర్స్ బేబీ రాణి, భవాని మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు సన్మానం



**ఆర్మూర్, డిసెంబర్ 20 ( జనం సాక్షి):** ఆర్మూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన పిప్రి గ్రామ సర్పంచ్ కిరణ్ ను,మంథని గ్రామ సర్పంచ్ గుల్ల గంగారం ను ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ శనివారం సన్మానించారు. గ్రామాలను అభివృద్ధి దిశగా అడుగులు వేయించాలని ఆకాంక్షించారు. యువత రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వినోద్, రజనీష్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ విండో అభివృద్ధిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### సింగిల్ విండో తాజామాజీ చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి..

### చైర్మన్ గా విజయవంతంగా ఐదున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న రమణారెడ్డి

**చిగురుమామిడి డిసెంబర్ 20 (జనంసాక్షి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధిలో భాగస్వామ్యమై, సహకరించిన ప్రతి ఒక్కరికి చిగురుమామిడి సింగిల్ విండో తాజా మాజీ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ధన్య వాదాలు తెలియజేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం రమణారెడ్డి మాట్లాడుతూ సింగిల్ విండో సహకార సంఘ అధ్యక్షునిగా గత ఐదున్నర సంవత్సరాల కాలంలో సహకార సంఘ అభివృద్ధి కోసం సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు సంబం ధిత రైతులకు, సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవీకాలంలో సహకార సంఘాన్ని బలోపేతం చేయడంలో నిరంతరం సహకరించిన నా తోటి పాలకవర్గ సభ్యులు, చిగురుమామిడి మండల రైతు సోదరులు, జిల్లా,మండల స్థాయి అధికారులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు, అలాగే సహకార సంఘ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్ట్ మిత్రులకు రమణారెడ్డి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. మీ అందరి సహకారం, మార్గదర్శనం వల్లనే సహకార సంఘం అభివృద్ధి దిశగా వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయగలిగామని వారు పేర్కొన్నారు. పదవీకాలం ముగిసినప్పటికీ,రైతుల సంక్షేమం,సహకార సంఘ ప్రగతి కోసం తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. చైర్మన్ గా ఎలాంటి విమర్శలకు తావు లేకుండా ఐదున్నర సంవత్సరాలను విజయవంతంగా పూర్తి చేశారు జంగా




వెంకటరమణారెడ్డి.

# రామగుండంలో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన..

**❑ పార్కింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే పూర్తి చేయాలి.. ❑ రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండంలో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని ప్రజా ధనం వృధా చేస్తున్నారని.. కూల్చివేతలు కమీషన్ల కోసమేనని పార్కింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే పూర్తి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రెండేళ్ల పాలనపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విడుదల చేసిన ఛార్జ్‌షీట్‌లోని పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పట్ల ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శనివారం గోదావరిఖని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆగిపోయిన పార్కింగ్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రాంట్ 200 కోట్ల నిధుల ద్వారా రామగుండంలోనీ ప్రతి డివిజన్‌లో డ్రైనేజీలు, రోడ్ల మరమ్మతులు, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సోమారపు సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ప్రపోజల్ చేసిన పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత భూమిపూజ చేసి దాదాపు 3 కోట్లకు పైగా నిధులను పుట్టింగ్ వర్క్, పిల్లర్ వర్క్ చేయడం జరిగిందన్నారు. వ్యాపార కూడలి లక్ష్మీనగర్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రారంభించిన పార్కింగ్ కాంప్లెక్స్ ప్రస్తుత ఎమ్మెల్యే పూర్తి చేయాల్సిన బాధ్యత ఉండగా కనీసం ఎమ్మెల్యే గాని, కలెక్టర్ గాని ఆ కాంప్లెక్స్ వైపు చూసిన పాపాన పోలేదని అన్నారు. తన హయంలో డీయూఎఫ్ఐడీ ద్వారా 100 కోట్ల రూపాయలు, అమృత్ ద్వారా 250 కోట్లు, డీఎంఎఫ్‌టీ ద్వారా 54 కోట్ల రూపాయలు మంజూరు అయ్యి ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోవడం జరిగిందని అవే నిధులు ఇప్పుడు విడుదల అయినా ప్రస్తుత ఎమ్మెల్యే పార్కింగ్ కాంప్లెక్స్ ను పట్టించుకోకుండా, కమిషన్ల కోసం ఉన్న లైట్లను ఊడదీసి మళ్ళీ కొత్తవి వేయడం, పాత డ్రైనేజీలను తీసి కొత్తవి వేయడం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజాధనం వృధా కాకుండా పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న పార్కింగ్ కాంప్లెక్ ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూల విజయ రెడ్డి గోపు అయిలయ్య యాదవ్ కల్వచర్ల కృష్ణవేణీ జనగామ కవిత సరోజిని, నూతి తిరుపతి, బొడ్డపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు, పిల్లి రమేష్, నీరటి శ్రీనివాస్, ఆర్యనపల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, యాసర్ల తిమోతి, ఇరుగురాళ్ల శ్రావణ్, కోడి రామకృష్ణ, జిట్టవేని ప్రశాంత్‌ముదిరాజ్, మీర్ ఫయాజ్, అవునూరి వెంకటేష్, బచ్చాల రాములు, చింటూ, వీరాలాల్, కిరన్‌జీ, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ, రమ్య యాదవ్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో "టెర్ర నోవా " పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు

**ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు..**





కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20(జనంసాక్షి):
స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ సి. బి. యస్. ఈ పాఠశాలలో " టెర్ర నోవా " అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టెర్ర నోవా అనే అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మానవ జీవితం మూలాల నుండి ఒక ఉన్నత స్థితి వరకు ఎదిగే దశ ఆధారంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి విద్య, వ్యవసాయం, రక్షణ రంగాల యొక్క గొప్పతనం గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు వార్షికోత్సవ అనుభవాన్ని మరింత శోభాయమానం గా మార్చాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్‌షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి రూ. 75,000, ద్వితీయ బహుమతి రూ. 60,000 , తృతీయ బహుమతి రూ. 50 ,000 , 4,5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10,000 మొత్తం 8,20,000 రూపాయల నగదు బహుమతులను డా. ఇ. ప్రసాదరావు అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో విద్య, ఇతర కళలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులను డా. ఇ. ప్రసాదరావు సన్మాన పత్రాలు, జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ... విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్‌షిప్ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి. యు. ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలునాగరాజు, రాము, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ప్రాథమిక పాఠశాలకు స్పీకర్ అందజేత

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 20 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన యువకుడు బస్వరాజ్ దేశాయ్ స్పీకర్ ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బస్వరాజ్ దేశాయ్ మాట్లాడుతూ.. పాఠశాల ప్రార్థనా సమయంలో, పాఠశాల సమావేశాల్లో ఉపయోగించేందుకు స్పీకర్ ఉపయోగకరంగా ఉంటుందని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ భానుబేగం, ప్రధానోపాధ్యాయుడు బాల్రాజ్, ఉపాధ్యాయురాలు స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ పిడిఎఫ్ బియ్యానికి వేలం

**ఆర్మూర్, డిసెంబర్ 20 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలో అక్రమంగా రవాణా అవుతుండగా పట్టుకున్న రేషన్ బియ్యాన్ని తహసిల్దార్ సత్యనారాయణ వేలం నిర్వహించి ప్రభుత్వానికి సుమారు రూ. 4 లక్షల 17వేలు జమ చేయించారు. ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయంలో శనివారం పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని వేలంపాట నిర్వహించారు. మొదట 7.60 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 16 నుంచి వేలంపాట ప్రారంభమైంది. ఈ బియ్యాన్ని కాంట్రాక్టర్ రూ. 23.55 కు దక్కించుకున్నాడు. రెండో విడత పట్టుబడ్డ 145 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 16 నుంచి వేలంపాట ప్రారంభం కాగా పలువురు పోటీపడడంతో రూ. 27.75 కు దక్కించుకున్నారు. రెండు విడతల్లో 152.60 క్వింటాళ్ల బియ్యాన్ని వేలంపాట నిర్వహించగా సుమారు రూ. 4 లక్షల 17 వేలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. గతంలో ఎన్నడు లేని విధంగా బియ్యం కొనడానికి పోటీ పడడంతో ధర పెరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ఈ వేలంలో నాయబ్ తహసిల్దార్ సుజాత, ఆర్ఐ ప్రమోద్, ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.



## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం కమల

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 20 (జనంసాక్షి):**
పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్లే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని ప్రధానోపాధ్యాయురాలు కమల తెలిపారు. శనివారం పెద్ద కొడప్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు తయారుచేసిన వంటకాలను పాఠశాలలో ప్రదర్శించారు. పరిసరాలను, వంటకు ఉపయోగించే పాత్రలను



పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు దరిచేరవని తెలిపారు. ప్రతిరోజు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల చక్కగా చదువుతారని, ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగనాథ్, కిషోర్, రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు.



# యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదే విధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లచ్చని అన్నారు.యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్‌ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి ఘన సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామిని శనివారం చెన్నూరు నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గంలో మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచుకొని విజయం సాధించడంతోపాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్,విజయం కోసం ఇన్చార్జిగా ఉండి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేసినందుకుగాను, డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామికి, పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,రిటైర్డ్,ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బూడిద రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, ఆకునూరి బాల్అంకుష్, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ ఆసంపల్లి శ్రీనివాస్, అంతర్గాం మండల అధ్యక్షులు ఇండిబిల్లి రవీంద్రకుమార్ తదితరులు ఉన్నారు.



## రెండో సాధారణ ఎన్నికలు విజయవంతం

◆ జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యకు సన్మానం

**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా అదనపు జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యను ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా సాగేందుకు ఆయన అందించిన సమర్థ నాయకత్వం, మార్గదర్శకత్వానికి గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారుల సమన్వయం, బాధ్యతాయుత విధి నిర్వహణ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## డబ్బు క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించేందుకు శిబిరాలు

### లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేష్

**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవలు విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు - మీ హక్కు అనే అంశంపై కలెక్టరేట్ లో శనివారం అవగాహన శిబిరాన్ని నిర్వహించినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేశ్ గు తెలిపారు.క్లెయిమ్ చేసుకొని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, బీమా తదితరాలకు సంబంధించి డబ్బు క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.బ్యాంకుల్లో 10 ఏళ్లకు పైగా క్లైమ్ చేసుకుని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చని సూచించారు. ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 31 వరకు సర్కారు వీలు కల్పించిందని తెలిపారు. డిసెంబర్ 20న నిర్వహించే అవగాహన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అపర్ణ రెడ్డి డీజీఎం ఉ ఆర్ఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా– డి వై ఆర్ హెచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా,శ్రీ బి.బాలనాగు మేడమ్ ఆర్ఎం తెలంగాణ గ్రామీణ బబ్యాంకు, ఎండి ఇంతియాజ్ అలీ ఏజీఎం కేడీసీసీ సీఎం, ఇండియన్ బ్యాంక్, ఆర్ఎం(, ఎల్ఐసి),ఇతర జిల్లా కోఆర్డినేటర్లు మరియు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## యాదవ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లకు కలెక్టర్ సన్మానం

◆ కలెక్టర్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేత

**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గత మూడు నెలల పాటు అంకితభావంతో వాలంటీర్లుగా సేవలందించిన కే.స్వాతి, డి.సుజాత,జి.సరోజన,కె.రాజేంద్ర ప్రసాద్ లను శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువా కప్పి సన్మానించారు.యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేసిన ఈ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైద్య ఆరోగ్యశాఖ తరఫున అనుభవ ధృవీకరణ పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యాదవ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపయోగపడే విధంగా మరిన్ని వినూత్న కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగాలని, సామాజిక సేవలో ట్రస్ట్ భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. సామాజిక సేవకు అంకితమైన ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ,ట్రస్ట్ యొక్క భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 20 (జనంసాక్షి):**
పీఎంశ్రీ పెద్ద కొడప్గల్ పాఠశాల విద్యార్థులు డిసెంబర్ 14వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించిన 5వ జాతీయ, 6వ రాష్ట్ర ఓపెన్ కుంగ్ ఫు, కరాటే, టైక్వాండో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్, బ్రౌన్ మెడల్స్ సాధించారు. శనివారం పెద్ద కొడప్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఎంఈఓ ప్రవీణ్ కుమార్ అభినందించారు. మరిన్ని పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని, ఉన్నత శిఖరా లకు చేరుకోవాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయులు నాగనాథ్, నీలు, కుంగ్ ఫు మాస్టర్ శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయి

◆ టి ఆర్ పి జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్





**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
కాల్వ శ్రీరాంపూర్ మండలం,ఇప్పలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలు జరిగినట్టు టీఆర్పీ జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్ ఆరోపించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అక్రమాలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ఈ విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు ఏ ప్రతిపాదికన జరిపారో ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ నుండి సమాచారాన్ని కోరినట్లు రాజేందర్ పేర్కొన్నారు.తను కోరిన సమాచారం మేరకు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఇందిరమ్మ కమిటీ ఎంపిక,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక తీర్మానాలు,ఇతర ఆధారాలు ఈ గ్రామ పంచాయతీ అందుబాటులో లేవని గురువారం నోటీసు పంపించారని టిఆర్పి జిల్లా నాయకుడు ఉమ్మల్ల రాజేందర్ పేర్కొన్నారు.పంచాయతీ సెక్రటరీ అందజేసిన నోటీస్ పై రాజేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎటువంటి ఆధారాలు, తీర్మానాలు లేనప్పుడు ఇందిరమ్మ ఇండ్లను ఎవరు ఎంపిక చేశారని ప్రశ్నించారు.ఇదే విషయాన్ని స్థానిక ఎంపీడీవోను వివరణ కోరిన దాటవేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత నెల నవంబర్ 24న పెద్దపల్లి ప్రజావాణి లో సైతం ఫిర్యాదు చేసిన ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ప్రజలకు జవాబు దారులుగా ఉండాల్సిన అధికారులు ఎవరికోసం,ఏ నాయకుల కోసం పనిచేస్తున్నారని ప్రశ్నించారు.ఇందిరమ్మ కమిటీ ఎంపిక,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక తీర్మానాల రికార్డులో పేర్కొనకుండా అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల హైకోర్టును ఆశ్రయించి,తద్వారా బాధ్యులైన అధికారుల పట్ల తగిన చర్యలు తీసుకునేలా పోరాడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.